విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 12, డిసెంబర్ 2023

ఏపీ విశ్వవిద్యాలయాల భూములకు రక్షణగా నిలుద్దాం

- వైసీపీపై ప్రేమ ఉంటే వైస్ ఛాన్సలర్ పదవికి రాజీనామా చేసి ఆ పార్టీ కండువా కప్పుకోవాలి -విశ్వవిద్యాలయంలో ఖాళీలను భర్తీ చేయాలి - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: ఏపీలోని విశ్వవిద్యాలయాల భూములకు రక్షణగా నిలవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం జిల్లా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఐదెకరాల భూమిని జగనన్న లేఔట్ పేరుతో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విశ్వ విద్యాలయ అధికారులు అనుమతి లేకుండానే కంచె వేసిన భూ ఆక్రమణ చేసిన భూమిని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పరిశీ లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మేధావులను తీర్చి దిద్దిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం భూ కబ్జాకు గురవు తున్న.. కళ్లకు గంతలు కట్టుకున్న పరిస్థితి నెలకొన్నదని అన్నారు. వైకాపా నేతలకు పేదలకు భూమిని ఇవ్వాలంటే బయట కొనుగోలు చేసి ఇవ్వాలి కానీ.. విశ్వవిద్యా లయాల భూమిని ఆక్రమించుకునే చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రక్షణగా నిలవలసిన మాజీ వైస్‌ఛాన్సలర్ వీసి రామ కృష్ణారెడ్డి పదవి విరమణ రెండు రోజుల ముందు జగనన్న లేఔట్లకు అనుమతులు ఇవ్వడం ఆయన నిజాయితీకి, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఆరు నెలల క్రితం పాలకమండలి సభ్యులు తిరస్కరించారని అన్నారు. వైకాపాపై ప్రేమ ఉంటే వైస్ ఛాన్సలర్ పదవికి రాజీనామా చేసి.. వైకాపా కండువా కప్పుకోవాలని అని.. విశ్వవిద్యాలయ ప్రగతిని పాతాళం లోకి నెట్టేసే పరిస్థితి నెలకొన్నది అన్నారు. అనుమతి లేకుండా ఫెన్సింగ్ వేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టపర మైన చర్యలు చేపట్టాలన్నారు. విశ్వవిద్యాలయంలో వైకాపా నేతలకు నిలయంగా మారడం బాధాకరంగా ఉందన్నారు. నిరం తరం కలకలలాడు తున్న విశ్వవిద్యాలయం నేడు కనుచూపు మీరు చూసిన విద్యార్థులు లేక బోసిపోతూ ఉండడానికి కారణం వైకాపా ప్రభుత్వం, మాజీ వైస్ ఛాన్సర్ అమలులో లోపాలు, ప్రణాళిక కార్యాచరణ నిర్లక్ష్యం అన్నారు. ఏపీలో విశ్వ విద్యాల యంలో ఖాళీగా బోధన, బోధనేతల పోస్టులను వేగవంతంగా భర్తీ చేయాలని కోరారు. ఏపీలోని విశ్వ విద్యాలయ భూ అక్రమలపై గవర్నరుకు నివేదిక ఇస్తామని పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయాలను రక్షించుకుందాం.. కదలిరండి..

సమాజ అభ్యున్నతికి.. జ్ఞాన వెలుగులు అందించిన విశ్వ విద్యాలయాల భూ అక్రమణ అడ్డుకునేందుకు మేధావులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు రక్షణగా ముందుకు రావాలని, విశ్వ విద్యాలయాల ప్రగతికి చేయూతఇవ్వాలని కోరారు. కార్యక్రమం లో మాజీ విద్యార్థి నాయకుడు నారాయణ స్వామి, మల్లికార్జున, రామకృష్ణ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణయ్య, కార్యదర్శి కుల్లాయిస్వామి, కుళ్లాయప్ప, అంకన్న, నరేష్, మహేష్ వంశీ మంజు రారాజు శ్యామల్, పవన్, అశోక్, సోమ, హర్ష , తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఆత్మహత్యాయత్నం సరికాదు..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రభుత్వ ఉపాధ్యాయు లకు తమకు ఏదైనా సమస్య ఉన్నప్పుడు ఆత్మహత్యాయత్నం సరికాదని, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటుతోనే సమస్య పరిష్కారం అవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఆత్మ హత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయ బోయ మల్లేష్‌ను సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు సిపిఎస్‌ను రద్దు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్‌ను రద్దు చేయకుండా ప్రభుత్వ, ఉపాధ్యాయుల ఉద్యోగులను తీవ్రం గా మోసం చేసిన సంగతి తెలిసిందే అని అన్నారు. ఉద్యోగస్తుల తరఫున సిపిఎస్ రద్దు చేయలేదన్న మనస్థాపంతో అతి చిన్న వయసులోనే బోయ మల్లేష్ ఆత్మహత్యాయత్నం బాధాకర మన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వ, ఉపాధ్యాయ ఉద్యోగులందరూ తమ నిరసనను వ్యతిరేక ఓటుతో జగన్మోహన్‌రెడ్డిని ఇడుపులపాయకు పరి మితం చేయా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శులు సి.నారాయణస్వామి, నగర కార్యదర్శి ఎస్.శ్రీరాములు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలనకు నేడు కేంద్ర బృందం రాక

విశాలాంధ్ర-రాయదుర్గం, రూరల్: వర్షా భావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిం చుటకు మంగళవారం కేంద్ర బృందం వస్తున్నట్లు తహసిల్దార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి వేపరాల్ల చెరువు, హగరినది, ఆవులదాట్ల, జుంజురాంపల్లి, మారం పల్లి, బాగినాయకనహళ్లి, 74 ఉడేగోళం గ్రామా ల్లో పర్యటిస్తారన్నారు. పొలాలను సందర్శించిన తర్వాత మారంపల్లి గ్రామంలో, బొమ్మక్క పల్లి గ్రామ పరిధిలోని పొలాలలో రైతులతో ముఖా ముఖి ఉంటుందని తెలిపారు.

పెన్షన్లను పెంచాలి..

విశాలాంధ్ర-యాడికి: పెద్దవడుగూరులో వృద్ధులు వితంతువులు చేనేత గీత, ఒంటరి మహి ళల పెన్షన్ రూ.6 వేలకు, విభిన్న ప్రతిభావం తులు వికలాంగులకు రూ.7 వేలకు పెన్షన్ పెం చాలని సోమవారం పెద్దవడుగూరు సిపిఐ నాయ కులు సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. సిపిఐ పట్టణశాఖ కార్యదర్శి రంగ నాయకులు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు హుస్సేన్ పీరా, నాయకులు సుధాకర్‌గౌడ్, నాగేంద్ర, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి ఆత్మహత్యాయత్నానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- సిపిఐ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలులో భాగంగా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేస్తానని ఉద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా మోసం చేసిందని, అంతేకాకుండా నెల నెలా సక్రమంగా జీతాలు కూడా మంజూరు చేయకుండా జాప్యం చేయడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లేష్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని దీనికి ప్రభు త్వమే పూర్తి బాధ్యత వహించాలని సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజక వర్గం జె.మల్లికార్జున, పార్టీ నాయకులు సుల్తాన్, తలారి మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం ఉరవకొండ సిపిఐ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్క రించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సమ స్యలు పరిష్కరించా లని ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేపడుతున్న ఉద్యోగులపై కక్షపూరితంగా వ్యవహరించి కేసులు నమోదు చేసిందని ఆరోపించారు. ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన చిన్న ముష్టూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోయ మల్లేష్‌కు ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వాలను మేల్కొల్పండి

- ▶ సీపీఐ పార్టీని బలోపేతం చేయండి
- ▶ ఎన్నికలు వస్తున్నాయి.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ▶ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగట్టా లన్నారు. రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాల్లో రాష్ట్ర ప్రజలు తూఫాన్, కరువు తో అల్లాడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూర మన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికలు వస్తున్నాయి.. ప్రజలు తమ ఓటు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం నగరానికి సంబంధించి సిపిఐ నగర సమితి, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ సమక్షంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణకి రూ.50 వేలను అందజేశారు. కార్యక్ర మంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, సహాయ కార్యదర్శి అల్లీపీరా, మున్నాఫ్, చాంద్ భాష పాల్గొన్నారు.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- కలెక్టర్ ఎం.గౌతమి..

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డీఆర్ఓ గాయత్రిదేవి, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ ప్రజల నుంచి 335 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను సత్వరమే నాణ్యతగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

దొంగ ఓట్లను తొలగించండి..

విశాలాంధ్ర-పామిడి: ఓటరు జాబితాలో అవకతవకల ఓట్లను గుర్తించి తొలగిం చండి అని తాహసీల్దార్‌కి సోమవారం వినతి పత్రం అందజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ జీరో ఇంటి నెంబర్ నమోదు చేసిన ఓటర్లు, శాశ్వతంగా ఊరు వెళ్లిన ఓటర్లు, వివాహం చేసుకొని ఊరు వెళ్లిన మహిళల ఓటర్లు, డబల్ ఎంట్రీ ఓటర్లు.గుర్తించి తొలగించాలని తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకలరామకృష్ణ, యూనిట్ ఇంచార్జిలు వడ్డే శివకుమార్, బొమ్మ మోహన్, కుమార్, సూరి, శర్మాస్, సుంకప్ప, శివ పాల్గొన్నారు.

అమలదిన్నె కుళ్లాయప్పకు తెలుగు వెలుగు జాతీయ నంది అవార్డు

విశాలాంధ్ర-పుట్లూరు: శ్రీ కోదండరామ చెక్కభజన వ్యవస్థాపకులు అమలదిన్నె కుళ్లాయప్పకు తెలుగు వెలుగు సాహితి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలోని బాలోత్సవ్ భవనం శ్రీకృష్ణదేవరాయ కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన వేదికపై ప్రముఖులు సంస్థ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మ శ్రీ పోలోజ్ రాజ్‌కుమార్, సంస్థ జాతీయ కన్వీనర్, డా.రంగి శెట్టి రమేష్, మాన్య శ్రీ సుబ్రహ్మణ్యం ఐఏయస్ జమ్ము కాశ్మీర్, బ్రహ్మశ్రీ పంతుల వెంకటేశ్వర్లు సంస్థ అధ్యక్షుల చేతుల మీదుగా నంది అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీత మాట్లాడుతూ నంది పుష్కర అవార్డు నన్ను వరించినందుకు చాలా గర్వపడుతున్నానని అన్నారు. రాష్ట్రంలో తనను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కళారంగంలో రాణిస్తున్న వారందరికీ అవార్డులు రావాలని కోరుకుంటున్నానని చెప్పారు. కళారంగానికి ప్రతిఒక్కరూ చేయూత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో చిన్న జలాలపురం, కుల్లా యప్ప, పాము రాయిరాఘవేంద్ర, బండారు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్‌లోని స్వార్థపరులను తొలగించాలి

- కొత్తవారికి అవకాశం కల్పించండి : సీపీఐ నేతలు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని క్లస్టర్‌లోని అవినీతి అక్రమాలు చేసిన స్వార్థపరులను తొలగించి కొత్త వారికి అవకాశం కల్పించాలని సోమవారం సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాము డు సిపిఐ సీనియర్ నాయకులు బండారు రాఘవ ఆర్ఐ ఆనంద్ ఆచారికి వినతిపత్రం ఆదివారం అందజేశారు. వడ్డె రాముడు బండారు రాఘవ మాట్లాడుతూ యాడికి మండల కేంద్రానికి క్లస్టర్ ఏర్పాటు చేయాలని, అక్రమాలుచేసిన క్లస్టర్‌లోని స్వార్థపరులను తొలగించి, కొత్తవారికి అవ కాశం కల్పించి ప్రతి చేనేత కార్మికునికి న్యాయం జరిగేలాగా చూడాలని కోరారు. అవి నీతి పాల్పడ్డ పాత వారిని కొనసాగిస్తే సీపీఐ తరపున ప్రజా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రాన్ని ఆర్ఐ ఆనంద్ ఆచారికి అందజేశారు.

అవినీతి రేషన్ డీలర్లపై చర్య తీసుకోండి

విశాలాంధ్ర-శెట్టూరు: మండలంలో ఉన్న చౌకధాన్యపు డిపోలలో రేషన్ సరుకులు తూకాలలో అవినీతికి పాల్పడుతున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలని, బీజేపీ ఆధ్వర్యం లో సోమవారం మండల తహసీల్దార్ ఫణి కుమార్‌కు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు లబ్ధి చేకూర్చా లన్న సంకల్పంతో కేంద్ర క్యాబినెట్ గరీబ్ కళ్యాణ యోజన పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుందని.. ఆ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని, అదే విధంగా రేషన్ సరుకులు పంపిణీ చేసే ప్రతి వాహనంపై గౌరవ దేశప్రధాని నరేంద్ర మోడీ చిత్రాన్ని వేయాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షులు వెంకట రమణస్వామి, డియస్ సంజుండరావు కిసాన్ మోర్చా జిల్లా నాయకులు నాగరాజు, నగేష్ పాల్గొ న్నారు. తహశీల్దార్ ఫణికుమార్ సానుకూలంగా స్పందించి డీలర్లతో మాట్లాడి సమస్య లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

▶27న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి ▶ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: మున్సి పల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్త దశలవారి ఆందోళనల్లో భాగంగా సోమవారం అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ఎఐటీయూసీ అనుబంధ సంస్థలు ధర్నా నిర్వహిం చాయి. రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి జగన్మోహన్‌రెడ్డి మాటనిలుపుకోవాలన్నారు, కార్మికులనుపర్మినెంట్ చేసేంత వరకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు, కార్మికులని పర్మినెంట్ చేయకపోయినా వారిని ప్రభుత్వ ఉద్యోగులంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదన్నారు, ఒకే రంగంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాల్లో వ్యత్యాసం తీసుకొచ్చి కార్మికలలో రెండు చీలికలు తీసుకొచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే అన్నారు.స్కూలల్లో పనిచేస్తున్న స్వీపర్లు, వాచ్‌మన్ల పరిస్థితి మరింత ఘోరమన్నారు. రూ.4 వేల వేతనం ఇస్తూ గొడ్డుచాకిరి చేయించుకుంటు న్నారన్నారు. వీరికి కనీస వేతనం ఇవ్వాలని,కరోనా విపత్తులో పనిచేసి మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షలు చెల్లించా లన్నారు. పర్మినెంట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవుల ఎన్‌క్యాష్‌మెంట్ సత్వరం విడుదల చేయాలని, వెంటనే జీపీఎఫ్ ఖాతాలు తెరవా లన్నారు, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18,500 సాంఘిక భద్రత కల్పించాలన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులకు 2011 బకాయి ఉన్న ఈపిఎఫ్ సొమ్ము ఖాతాల్లో జమ చేయాలన్నారు. 60 సంలు పూర్తయి అనారోగ్యంతో బాధపడు తున్న అవుట్ సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవా లన్నారు. డిమాండ్లపై డిసెంబర్ 27 నుండి సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో ఎఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్య దర్శి కృష్ణుడు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్, సహాయ కార్యదర్శి నాగరాజు, జిల్లా సమితి సభ్యులు శివకృష్ణ, రామాంజినే యులు, ప్రసాద్, రామానాయుడు, దేవమ్మ, ఎర్రప్ప, అసేన్ పాల్గొన్నారు.

పరిశ్రమలను వెల్లగొట్టి.. నీ ఆస్తులు పెంచుకున్నావ్

-10 కంపెనీలు తెస్తానని... ఎన్ని తెచ్చావో చెప్పు..

- తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత ఫైర్

విశాలాంధ్ర-రాప్తాడు: రాప్తాడు నియోజకవర్గానికి 10కంపెనీలు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తానని ఊదరగొట్టిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి.. వచ్చిన జాకీ పరిశ్రమను తరలిపోయేలా చేశారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడు మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని. స్థానిక టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటా తిరుగుతూ ఉమ్మడి మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. పరిటాల సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల ధనదాహానికి నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంగా నెట్టేశా రన్నారు. బెంగళూరుకు దగ్గరగా ఉంటూ.. జాతీయ రహదారి పక్కన ఉన్న రాప్తాడులో ఎంతో అభివృద్ధి కావాల్సి ఉండేదని.. కానీ ఈ సోదరుల పుణ్యమా అని.. ఎవరు ఏం చేయాలన్నా భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇక్కడ ఎవరైనా సెంట్ భూమి అమ్మాలన్నా కొనాలన్నా భయపడే పరిస్థితి తీసుకొచ్చా రన్నారు. టీడీపీ హయాంలో ఎంతో కష్టపడి 10వేలమందికి ఉపాధి కల్పించా లన్న ఉద్దేశ్యంతో జాకీ పరిశ్రమ తీసుకొస్తే.. వీరు కమీషన్ల కోసం దానిని వెల్లగొట్టారన్నారు. రూ.15కోట్లు కప్పం కట్టాలని డిమాండ్ చేయడంతోనే ఆ కంపెనీ తెలంగాణకు వెళ్లిపోయిందన్నారు. ఇక్కడ గార్మెంట్స్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని మూడేళ్లుగా చెబుతున్న ఆచరణలోకి రాలేదన్నారు. మట్టి, ఇసుక మాఫియాతో కొన్ని కోట్ల రూపాయల ప్రజాధనం దోచుకున్నారన్నారు. రియల్ ఎస్టేట్ అక్రమ లేఔట్స్, అక్రమ భూదందాలతో కొన్ని వందల కోట్ల అక్రమ సంపాదించారని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న రాప్తాడును పంచా యితీలు సెటిల్మెంట్లకు నిలయంగా మార్చారని ఫైర్ అయ్యారు. పండమేరు దేవస్థానాన్ని అభివృద్ధి చేసి రోడ్డు, పార్కు ఏర్పాటు చేశామని.. రాప్తాడు నుంచి పండమేరు దేవస్థానానికి డైరెక్ట్‌గా బ్రిడ్జి నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయించామని.. ప్రభుత్వం మారడం వలన బ్రిడ్జి నిర్మాణం ఆగి పోయిం దన్నారు. వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని.. నేను ఎమ్మెల్యేగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి నేనే ఓపెన్ చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి మరూరు గోపాల్, సర్పంచులు సాకే తిరుపాలు, శీనయ్య, ఎంపీటీసీ జాఫర్, గంగలకుంట రమణ, కిష్ట, జయరాముడు, రామకృష్ణ, అంజనప్ప, మహేశ్, బీరన్న, గేట్ సత్తి, అనిల పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శివపార్వతుల కల్యాణం..

విశాలాంధ్ర-శింగనమల : మండలంలోని చిన్న కాలువ శివాలయంలో ఆదివారం రాత్రి శివపార్వతుల కల్యాణం కన్నుల పండుగగా సాగింది. శివాలయ మహామండపంలో పార్వతీ, పరమేశ్వరులను పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాలు, వజ్రాభరణాలు, వివిధ రకాల పూలమాలలతో దివ్య మనోహరంగా అలంకరించి ప్రత్యేకసేవలో తీర్చిదిద్దారు. అలంకార సేవ, శివ పార్వతుల కల్యాణ పట్టువస్త్రాలను వేదమంత్ర పఠనాలు, మంగళ వాయిద్యాలతో అర్చ కులు శివాలయ బాహ్యప్రాకార మండపంలోని నూతన కల్యాణ మండపంలో వేదికపై అధిష్టింపజేశారు. సకల విఘ్నాధిపతి విఘ్నేశ్వ రుడికి తొలిపూజలతో అర్చకులు కల్యాణతంతు ప్రారంభించారు. పరమేశ్వ రుడికి యజ్ఞోపవీత ధారణ పర్వాలు జరిపిన అర్చకులు జీలకర్రబెల్లం, కన్యాదాన తంతు నిర్వహించారు. సుముహూర్తంలో అమ్మవారి మెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ చేశారు. స్వామి, అమ్మవార్ల శిరస్సులపై ముత్యాల తలంబ్రాలను అర్చక, వేద పండితులు వేదోక్త పఠనాల నడుమ అలంకరింపజేసే ఆధ్యాత్మిక ఘట్టం భక్తుల జయజయ ధ్వనుల నడుమ వైభవంగా కొనసాగింది. శివపార్వతుల కల్యాణ వేడుకలను దేవస్థాన పురోహితులు హరికృష్ణ స్వామి, అనీల్‌స్వామి, శివమాలదారులు గురుస్వామి ఎరికలప్ప, ఆదినారాయణ ఓబుళేష్, రాజు, మారుతి, శ్రీకాంత్, హర్షవర్ధన్, అనీల్, అఖిల్, తరుణ్, బాలకృష్ణ, గోవర్ధన్, శివభక్తులు శింగనమల గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చండి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: వైసీపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం బొమ్మనహాల్ తాహసిల్దార్ శ్రీనివాసులకు బొమ్మనహాల అంగన్వాడి కార్యకర్తలు యూనియన్ సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. అంగన్వాడీ లకు వేతనాలు పెంపు గ్రాడ్యుయేట్ పెన్షన్ అమలు ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 8వ తేదీ నుండి జరుగుతున్న సమ్మెలో భాగంగా సిఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించామని తెలిపారు. నిరావధిక సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అంగన్వాడీ కార్యకర్తలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయా లని డిమాండ్ చేస్తూ నేడు మంగళవారం రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అన్ని అంగన్వాడీ కార్యకర్తల సంఘం కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు రూ.50వేల నష్ట పరిహారం ఇవ్వాలి...

సీపీఎం ఏపీ రైతు జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: ఈ ఏడాది ఖరీఫ్ సీజనులో పంటలు సాగుచేసి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50వేల పరిహారం చెల్లించాలని సీపీఎం ఏపీ రైతు జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. తహశీల్దార్ సి.మునివేలుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. వాస్తవంగా సాగులో ఉన్న కౌలు రైతులకు పరిహారం చెల్లించడంతోపాటు బ్యాంకులో రైతుల అప్పులు మాఫీ చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించి రోజు రూ. 600 కూలీ ఇవ్వాలన్నారు. జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితి ఏర్పడి.. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలో వర్షాలు రాకపోవడంతో వేరుశనగ, కంది, పత్తి, ఆముదం, జొన్న, మొక్కజొన్న తదితర పంటలు పూర్తిగా నష్టపోయారన్నారు. మిగతా 3 మండలాలను కూడా కరువు జాబితాలో చేర్చాలన్నారు. పంట నష్టపరిహారం గరిష్టంగా నాలుగు హెక్టార్ల వరకు ఇవ్వాలన్నారు. వర్షాభావం వల్ల విత్తనం కూడా వేయ లేని రైతులకు ఎకరాక రూ.30000 ఇవ్వాలన్నారు. కౌలు రైతు, కార్మిక కుటుంబాల విద్యార్థులు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి రెవిన్యూ గ్రామాలలో పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కౌలు రైతులకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఎం పోతలయ్య జిల్లా కమిటి సభ్యులు బి చంద్రశేఖర్ రెడ్డి సుబ్బిరెడ్డి నరసింహా గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్లు మూతవేసి పేదల కడుపుకొట్టిన జగన్ ..

- మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు

విశాలాంధ్ర-రాయదుర్గం, రూరల్: తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి బాధలు తీరిస్తే, వాటిని మూసే యడం ద్వారా జగన్ సర్కారు అన్నార్తుల పొట్టకొట్టిందని మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపిం చారు. తన 50 వారాల సెల్ఫీ చాలెం.ఈలో భాగంగా రాయదుర్గం పట్టణంలో వైసీపీ ప్రభుత్వం మూసేసిన అన్న క్యాంటీన్ వద్ద సోమ వారం ఆయన 35వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 223 అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. పేదవాడికి ఐదు రూపా యలకే రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల మందికి ఆహారం అందించా మన్నారు. గతంలో వార్షిక బడ్జెట్‌లో రూ.200 కోట్ల ఖర్చు చేశా మన్నారు. పట్టణాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే గ్రామీణుల పేదల ఆకలి, బాధలు వైసీపీ ప్రజాప్రతినిధులకు శాపాలుగా మారుతాయని హెచ్చరించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 12, డిసెంబర్ 2023

మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి..

- 27 నుండి సమ్మె బాట..

మున్సిపల్ కమిషనర్ హరిబాబుకు సమ్మె నోటీసు ఇస్తున్న నాయకులు

విశాలాంధ్ర-కదిరి: మున్సిపాలిటీలోపని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వివాదాల చట్ట ప్రకారం -1947 ఏర్పడిన ఏఐటీయూసీ, వైయస్సార్ టీయూసీ, టీఎన్‌టీయూసీ స్వతంత్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నుండి సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, డ్రైనేజ్ కార్మికులను, టాయిలెట్ వర్కర్లను పర్మనెంట్ చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికులకు 2021 నుండి పెండింగ్‌లో ఉన్న సరేండర్ సెలవుల ఎన్‌క్యాష్‌మెంట్ కార్మికుల ఖాతాలో వేయాలన్నారు. జీఓ నం.30ని సవరించి స్కిల్డ్, సెమి స్కిల్డ్, హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులు విధుల్లో మరణిస్తే రూ.30 లక్షలు, ప్రమాదం బారినపడితే రూ.10 లక్షలు చెల్లించాలని, 11వ పీఆర్‌సీ ప్రకారం రూ.20వేల వేతనంతో పాటు కరువు బకాయిలు చెల్లించాలన్నారు. కోవిడ్-19 విపత్తులో పనిచేసిన కార్మికులను యధావిధిగా కొనసాగించాలని, పండుగ, జాతీయ సెలవులు అమలుచేస్తూ మున్సిపల్ కార్మికుల కాలనీలు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ హరిబాబుకు సమ్మె నోటీసును, వినతిపత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక యూనియన్ నాయకులు నాగరాజు, ఇంజనీరింగ్ విభాగం నాయకులు రంగనాథ్, గంగాద్రి, ఖాజా పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-హిందూపురం : ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 27వ తేదీ నుండి వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్, టీఎన్‌టీయూసీ, ఇతర స్వతంత్ర కార్మిక సంఘాలు సమ్మెబాట పట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి.బాబు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు జబీవుల్లా, పట్టణ కార్యదర్శి మారుతిరెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు ముత్యాలప్ప పాల్గొన్నారు

పెనుగొండ నగర వనాన్ని అభివృద్ధి చేస్తాం

- 250 హెక్టార్ల అటవీ భూమిలో పనులు - రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని పులికమ్మ గుడికి ఎదురుగా ఉన్న అడవిని నగర వనంగా మార్చటానికి చేపట్టిన అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ అటవీ విస్తరణ ప్రిన్సిపల్ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. అనం తరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో 250 హెక్టార్లు భూమిని నగర వనంగా మార్చటానికి కృషి చేస్తున్నామని ఇక్కడికి ప్రజలు వచ్చి ఆహ్లాదంగా గడపడానికి వాకింగ్ చేయడానికి పిల్లలతో సంతోషంగా గడపడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి నగర వనంలో అవసరమైన వస్తువులు ఇవ్వాలని కోరారు. నగర వనంలో వనభోజనాలు చేసుకోవడానికి ఆహ్లాదంగా గడపడానికి అందంగా తీర్చిదిద్దుతున్నామని, పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు తయారు చేయించామని, వాటి అభివృద్ధి పనులు పరిశీలించడానికి విచ్చేశామని పనులు వేగంగా జరుగుతున్నాయని, అలాగే పెనుకొండ లక్ష్మీనరసింహ దేవాలయం పరిసర ప్రాం తాన్ని నగరవనంగా అభివృద్ధి చేయడానికి కూడా కృషి చేస్తామని, అలాగే బుక్కపట్నం మండలంలోని కొంత ప్రాంతంలో ఇలాంటి పార్కును తయారు చేయడానికి కృషి చేస్తామని, అడవిని అభివృద్ధి చేయుటకు, అటవీ ప్రాంతాన్ని ఆహ్లాదకరంగా రూపొందించేందుకు రెండు రకాలుగా ఉపయోగించుకోవడానికి రూపకల్పన చేశా మని తెలిపారు. కార్యక్రమంలో పుట్టపర్తి జిల్లా అటవీశాఖ అధికారి శ్యామల, పుట్టపర్తి వన విభాగము అధికారి సందీప్ కృపాకర్, అనంతపురం జిల్లా అటవీ శాఖ అధికారి చంద్రశేఖర్, పెనుకొండ డీఎఫ్‌ఓ ఆనంద్, అటవీశాఖ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, ఉదయ్, వెంకట రమణ, శివరాం, అక్బర్ పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న డోలా రాజారెడ్డి..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 27వ వార్డు ఇంచార్జ్ డోలా రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా పట్టణ ప్రజలను, పేద విద్యార్థులను, ఆలయాలకు విరాళాలు, ప్రమాదవశాత్తు బాధితులకు, మృతి చెందిన కుటుంబాలను ఆదుకొనుట, వివిధ రూపాలలో ఆదుకుంటూ తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకొని, పట్టణ ప్రజలు మన్ననలు పొందు తున్నారు. ఇందులో భాగంగానే 27వ వార్డు ఇందిరమ్మ కాలనీలో గల చౌడేశ్వరి దేవాలయానికి వాటర్ ట్యాంక్ అవసరం ఉన్న విషయాన్ని తెలుసుకొని, వెనువెంటనే పదివేల రూపాయల విరాళం ఆలయ కమిటీ వారికి అందజేసి, తన భక్తిని, మానవత్వాన్ని చాటుకున్నారు. తదుపరి ఆలయ కమిటీ అర్చకులు డోల రాజారెడ్డి పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

2024 ఎన్నికల్లో వాల్మీకి బోయలకు గుర్తింపు ఇవ్వాలి..

- వాల్మీకి బోయ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: రాబోయే 2024 ఎన్నికల్లో వాల్మీకి బోయలకు రాజకీయ ప్రాధాన్యత ఇస్తూ అవకాశం కల్పించాలని టిడిపి బోయ వాల్మీకి నాయకులు మాజీ ఎంపీపీ సాకే మద్దిలేటి టిడిపి మండల మాజీ కన్వీనర్ గొట్లూరు శ్రీనివాసులు వాల్మీకి సాధికార సమితి నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు బొట్టు క్రిష్టప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి హిందూపూర్ పార్లమెంటు పరిధిలో అత్యధిక జనాభా కలిగిన వాల్మీకి బోయలు పార్టీ అభ్యర్థుల విజయానికి విశేషంగా కృషి చేస్తున్నామని తెలిపారు. విశ్వాసానికి మారుపేరు అయిన వాల్మీకి బోయలు పార్టీ శ్రేయసే పరమావితగా పార్టీకి అంకితం కావడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల జయ, అపజయాలను తాము ప్రభావితం చేస్తామన్నారు. పార్లమెంటు పరిధిలో రెండు లక్షల 38 వేల మందికిపైగా వాల్మీకి బోయలు ఉన్నారని తెలిపారు. గత నాలుగు శతాబ్దాలుగా పార్లమెంటు పరిధిలో ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అవకాశాలు కూడా కల్పించలేదని తెలిపారు. టీడీపీపై విషయాలను గమనించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వాల్మీకి బోయల జనాభా ప్రాతిపదికన ఎంపీ ఎమ్మెల్యే స్థానాలను కేటాయించి ఆదరించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బోయ రవి చంద్ర, తలారి చంద్రమోహన్ బాబు, పూలకుంట్ల మహేష్, పూజ మొబైల్ సాయి, అంకె దుర్గేష్, అంగజాల చిన్న వీరప్ప, చౌడప్ప పాల్గొన్నారు.

ఉచిత సంతాన సాఫల్య పరీక్షా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయి నగర్ (షిరిడి సాయిబాబా గుడి దగ్గర) లో గల స్పందన ఆసుపత్రిలో ఈనెల 13వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు ఉచిత సంతాన సాఫల్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు డాక్టర్ సోనియా తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ దంపతుల ఆశలను, శాస్త్ర విజ్ఞానం, అనుభవం, నైపుణ్యంతో సఫలీకృతం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రత్యేక అనుభవం కలిగిన డాక్టర్ ప్రియాంక రెడ్డిచే వైద్య చికిత్సలు చేయించి తగిన సలహాలు సూచనలు ఇస్తామన్నారు. ఐవీఎఫ్ ప్యాకేజీలపై రూ.25 వేల తగ్గింపు కూడా ఇవ్వబడునని తెలిపారు. సంతానం లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మానవత్వాన్ని చాటుకున్న రాజారెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 27వ వార్డు ఇంచార్జ్ డోలారెడ్డి నాలుగు సంవత్సరాలుగా పట్టణ ప్రజలను, పేద విద్యార్థులను, ఆలయాలకు విరాళాలు, ప్రమాద బాధితులు, మృతి చెందిన కుటుంబాలను వివిధ రూపాలలో ఆదుకుంటూ తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకొని, పట్టణ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇందులో భాగంగానే 27వ వార్డు ఇందిరమ్మ కాలనీలో గల చౌడేశ్వరి దేవాలయానికి వాటర్ ట్యాంక్ అవసరం ఉన్న విషయాన్ని తెలుసుకొని, వెనువెంటనే పదివేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ వారికి అందజేసి తన భక్తిని, మానవత్వాన్ని చాటుకున్నారు. తదుపరి ఆలయ కమిటీ అర్చకులు డోల రాజారెడ్డి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మాట తప్పాడు.. మడమ తిప్పాడు..

- హామీలన్నీ ఎగ్గొట్టాడు ..
- జగన్ రెడ్డీ ఉపాధ్యాయులను ఆత్మహత్యలు చేసుకునే వరకు తీసుకొచ్చావు
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహకా కార్యదర్శి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలో నారలోకేశ్ యువ గళం పాదయాత్ర 3 వేలు కిలోమీటర్లు దాటడంతో సోమవారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద విగ్రహానికి పూలమాలవేసి బాణసంచా కాల్చారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కల్పించిన అన్ని అడ్డంకులను అధిగమిస్తూ ప్రజలే సైన్యంగా యువగళం పాదయాత్ర 3000 కి.మీ. మైలురాయికి చేరింది. యువగళం పాద యాత్రతో వైసిపిలో వణుకు పుడుతున్నదని అన్నారు. సీపీఎస్ రద్దు పేరిట మోసం చేస్తూ టీచర్లకు జీతాలు కూడా సరిగా ఇవ్వకుండా వేధిస్తున్నా రంటూ టీచర్ మల్లేష్ లేఖ రాసి ఆత్మహత్య చేసు కోవడం బాధాకరం అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎన్ని జిమ్మి కులు చేసినా ప్రజలు నమ్మరని వైసీపీ ప్రభుత్వంపై మండిపడిన సవితమ్మ. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో ధర్మవరం కళాకారిని నృత్య ప్రదర్శన..

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీకాళహస్తిలో ఈనెల 10వ తేదీ కార్తీక మాసోత్సవాల్లో భాగంగా ధర్మవరం మానస నృత్య కళాబృందం వారు చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. మానస నృత్య కళాకేంద్రం గురువు మానస ప్రదర్శించిన ప్రత్యేక నృత్యం శ్రీకాళహస్తి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అదేవిధంగా శిష్య బృందం కూడా యశస్విని- రామ కోదండ రామ నృత్యం, హేమ శ్రీ- మహాగణపతి మనసా స్మరామి నృత్యం, సోమశేఖర్-నక్కని మా శివయ్య అన్న నృత్య ప్రదర్శనలు అందరిని అబ్బురపరిచాయి. తదుపరి మానస నృత్య కళాబృందం వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. గురువు మానస మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్ర దాయాలను కళలను ప్రతిఒక్కరూ గౌరవించి ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదువుతో పాటు నృత్యాన్ని కూడా అభ్యసింపచేయాలని కోరారు.

ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా అందించాలి..

ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు.

ఆర్డీఓ రమేష్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: నాలుగు సంవత్సరాలుగా చేనేత కుటుంబానికి చెందిన చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని వారందరికీ ఇప్పటివరకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వకపోవడం దారుణమని, యుద్ధ ప్రాతిపతికన ఆ ఎక్స్‌గ్రేషియాను వెంటనే ప్రకటించి బాధితుల కుటుంబాలకు అందజేయాలని ఏపీ చేనేత కార్మిక తాలూకా సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి వెంకట నారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆర్డీఓ రమేష్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా చేనేత కార్మికుల జీవన పరిస్థితి మెరుగుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉన్న చేనేత పరిశ్రమను కాపాడుటలో కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని దుయ్యబట్టారు. గత నాలుగు సంవత్సరాలుగా చేనేత పరిశ్రమ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, చేనేత కార్మికుల జీవన పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. పెరిగిన ముడి సరుకుల ధరలు, నిత్యావసర సరుకుల ధరలతో పాటు నేసిన చీరకు గిట్టుబాటు ధర రాకపోవడం, చివరకు చేనేత కుటుంబ పోషణ, వారి పిల్లల చదువులు కోసం అప్పులు చేసి, వాటికి తీర్చలేక పదుల సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. కావున ప్రభుత్వం ఇప్పటికైనా ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఎటువంటి జామీను లేకుండా రెండు లక్షల ముద్ర రుణాలు వచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని, 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని 45 ఏళ్లకే చేనేతలకు పింఛన్ మంజూరు చేయాలని, ముడి సరుకులను 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత నాయకులు పోలా లక్ష్మీనారాయణ, ఆదినారాయణ ,వీరనారప్ప, శ్రీధర్, శ్రీనివాసులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి లక్షార్చన, గ్రామోత్సవానికి తరలిరండి..

- గురుస్వామి విజయ్ కుమార్.

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని చెరువు కట్ట దగ్గర గల అయ్యప్ప స్వామి భజన మందిరంలో ఈనెల 14, 15వ తేదీలలో అయ్యప్ప స్వామి వారి లక్షార్చన, గ్రామోత్సవ ఉత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు గురుస్వామి పి.జె.విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 14వ తేదీ ఉదయం మహాగణపతి హెూమం,అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, కన్నీ స్వాముల లక్షార్చన పూజా కార్యక్రమం కూడా ఉంటుందని, ఇదే రోజు స్వాములకు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. 15వ తేదీ సాయంత్రం భజన మందిరం నుండి వెండి రథం గంధంతో అలంకరించబడిన అయ్యప్పస్వామి విగ్రహాన్ని పట్టణ పురవీధులలో ఊరేగిస్తామని తెలిపారు. దీపం పట్టు బాలికలు సాయంత్రం 5 గంటలలోపు భజన మందిరానికి చేరుకోవాలని కోరారు. వేడుకలకు వందలాదిమంది భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

: - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు

విశాలాంధ్ర-పుట్టపర్తి : అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం పుట్టపర్తిలో ఆర్డీవో కార్యాలయం ఎదుట అగ్రిగోల్డ్ ఏజెంట్లు బాధితులు నిరసన చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు జనసేన నాయకులు బొగ్గరం శ్రీనివాసులు టిడిపి జిల్లా నాయకులు సామకోటి ఆదినారాయణ పాల్గొని అగ్రిగోల్డ్ ఏజెంట్లకు మద్దతు పలికారు. నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి రాకముందు అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని, సంపూర్ణంగా అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు వారి సమస్య పరిష్కరించడంలో ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యాడన్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ ఏజెంట్ లో సంఘంనాయకులు నాగేంద్ర, షబ్బీర్, శ్రీనివాసులు, లక్ష్మీ రెడ్డి, మహమ్మద్ గౌస్, ఆంజనేయులు, రఫీ, రామాంజనేయులు, శంకర్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం,..

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: చిలమత్తూరులో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో10 తరగతి చదువుతున్న నవ్యశ్రీ(15) అనే విద్యార్థిని నెయిల్ పాలిష్‌తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది, పరీక్షల్లో కాపీరైట్ కొట్టడంతో ఎక్కువ మార్కులు వచ్చాయని ఓ ఉపాధ్యాయరాలు తోటి విద్యార్థుల ముందు అవహేళనగా మాట్లాడడంతో విద్యార్థిని మనస్తాపం చెంది నెయిల్ పాలిష్ తాగి ఆత్మహత్య యత్నం చేసినట్లు సమాచారం, పాఠశాల సిబ్బంది వెంటనే అప్రమత్తమై విద్యార్థిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిగా తరలించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు.

అంబులెన్స్ రావడానికి కూడా దారి లేదు..

ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాం..
- రోడ్డు వేసుకున్నాం... సహకారం అందించండి
తహసీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనుల ఆందోళన

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని గేమ్ నాయక్ తండ పంచాయతీ పోమే నాయక్ తండా ప్రజలు సోమవారం తాహసీల్దార్ కార్యాలయం ఎదుట న్యాయం చేయాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తాహసీల్దార్ శోభా సువర్ణమ్మకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ నాయకులతో పాటు అధికారులు గ్రామాల్లో ఉండే సమస్యలను పరిష్కరిస్తామని చెబుతుంటారని, అయితే తమ గ్రామంలోకి ఇంతవరకు అంబులెన్స్ కూడా రావడం లేదని పలుమార్లు విన్నవించినా లాభం లేకపోయిందన్నారు. ఈ బాధలన్నీ భరించలేక గ్రామస్తులంతా కలిసి తవళం నుండి పోమినాయక్ తండ వరకు రోడ్డును వేసుకుందాం గ్రామంలో ఉండే పెద్దలు కూడా పూర్వం రోడ్డు ఉండేదని తెలుపుతున్నారు కానీ బాగేపల్లికి చెందిన నాగరాజు ఇక్కడ భూములను కొనుగోలు చేసి రోడ్డును సైతం ఆక్రమించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతమంది గ్రామస్తులు బాధలు పడుతుంటే.. గిరిజనుల వల్ల తనకు నష్టం వాటిల్లిందని 14 మందిపై కేసు నమోదు చేయించాడని అన్నారు. అధికారులు ఉన్నతాధికారులు పరిశీలించి మాకు రోడ్డు సౌకర్యం కల్పించి తమపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు మూడే ప్రసాద నాయక్, రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

యూనిసెఫ్ నిధికి విరాళాల సేకరణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సూర్య హై స్కూల్ విద్యార్థులు యూనిసెఫ్ డే సందర్భంగా విరాళాలను వసూలు చేసి ఆ నిధికి ఇవ్వడం జరుగుతుందని హెచ్ఎం నరేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విరాళాలు విద్యార్థులు తల్లిదండ్రులు లేని నిరుపేదల పిల్లల చదువు కోసం ఆరోగ్యం కోసం సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన ఇజ్రాయిల్ గాజ్ దాడుల్లో గాయపడిన చిన్నారులకు ఈ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారుతి, శ్రీనివాసులు, ప్రభావతి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాల కోసం కదంతొక్కిన మహిళలు..

-సిపిఎం నాయకులను అరెస్టు చేసిన పోలీసులు..

విశాలాంధ్ర-గోరంట్ల: ఇంటి స్థలాలు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గోరంట్ల బస్టాండ్ సర్కిల్ వద్ద నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో పాలసముద్రం ప్రాంతంలోని మహిళలు వెళ్తుండగా పోలీసులు సిపిఎం నాయకులను అరెస్టు చేయడానికి వాహనంలో తరలిస్తుండగా పోలీస్ వాహనానికి అడ్డుతగిలి తీవ్రవాగ్వాదానికి దిగారు, దీంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు గత మూడు నెలల కాలం నుండి స్థలాల సాధన కోసం పోరాడుతున్న విషయం తెలిసిందే, జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దన్న, సిఐటియూ జిల్లా కోశాధికారి సాంబ శివ,కే విపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హనుమయ్య, రమణ, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, సీపీఎం మండల నాయకులు కొండా వెంకటేష్, మాబూ తదితరులను అక్రమంగా, అరెస్ట్ చేసి గోరంట్ల, సోమందేపల్లి పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. సహనం కోల్పోయిన పేద మహిళలు పోలీసుల దౌర్జన్యం నసించాలని, నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ సర్కిల్, గోరంట్ల పోలీస్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేశారు.

మోడల్ టెస్ట్ పేపర్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: వచ్చే ఏడాది మార్చిలో పదవ తరగతి రాసే విద్యార్థులు యూటీఎఫ్ వారు అందించిన మోడల్ పేపర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సత్యసాయి జిల్లా డీఈవో మీనాక్షి తెలిపారు. డీఈఓ కార్యాలయం ఆవరణంలో ఆమెతోపాటు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జయచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, కలిసి ఆ మోడల్ పేపర్లను ఆవిష్కరించారు. 25 సంవత్సరాల అనుభవం గల యూటీఎఫ్ ఉపాధ్యాయులతో పదో తరగతి మోడల్ పేపర్లను రూపొందించిన ప్రశ్న పత్రాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

దిశ యాప్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-కొత్తచెరువు: దిశ యాప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సురేష్ బాబు తెలిపారు. కొత్త చెరువులోని సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఆయన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాలలో ఎవరైనా ర్యాకింగులు అమ్మాయిలను వేధించడం ఇలాంటి వాటికి పాల్పడితే తక్షణమే దిశ యాప్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే తక్షణమే వారి పైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నాదెండ్ల మనోహర్‌ను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం..

విశాలాంధ్ర- ధర్మవరం: జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారి స్వగృహంలో విలేకరులతో వారు మాట్లా డుతూ ప్రజల కోసం విశాఖ జంక్షన్ తెరవాలని కోరితే అరెస్టు చేయడం, హేయమైన చర్య అన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవ్వరూ భయపడరని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నా మీద పెట్టిన అక్రమ కేసులు కూడా తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, అదేవిధంగా నా భార్య నా కుటుంబంపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన దీటుగా, చట్టపరం గా ఎదుర్కొంటామన్నారు.. ధర్మవరం నియోజకవర్గంలో మాకు ప్రజలు అండగా ఉన్నారని, వచ్చే 2024 ఎన్నికల్లో జనసేన టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే, ఈ కేసులపై న్యాయ విచారణ జరిపి, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 04,నవంబర్ 2023

ఆస్తీ మొత్తం రాజకీయానికే...

విశాలాంధ్ర-కణేకల్లు: మండలంలోని హనకన హాల్ గ్రామానికి చెందిన ఎస్.కె మల్లికార్జున సోమవారం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నిన్నటి రోజున మా గ్రామానికి చెందిన ఎర్రస్వామిరెడ్డి సోషియల్ మీడియా,వార్తల్లో వచ్చిన వీడియోలు చూసిలో స్పందించాల్సిన అవసరం ఉందని, ఆయన్ను సూటిగా అడుగుతున్నామన్నారు. మేము అక్రమాలు చేయలేదు, ఇతర ఆస్తులను అక్రమించుకోలేదు, రైతులు కానీ, ప్రజలు కానీ, కుచ్చు టోపీ పెట్టలేదు, మేము ఇలాంటి చేసి ఉంటే, ఏ దేవాలయంలో నైనా ప్రమాణం చేయడానికి రెడీగా ఉన్నాము.. మీరు రెడీ అది మీకే వదిలేస్తాం.? అని ఘాటుగా వ్యాఖ్యానించాడు. మేం రాజకీయంలోకి వచ్చినప్పుడు నుంచి ఇప్పటివరకు 24 ఎకరాల ఆస్తులు అమ్మేసుకున్నానని అన్నారు. ఇది గ్రామంలో ఎవరినైనా అడగవచ్చని చెప్పారు. అలాంటి నాపై లేనిపోని నిందలేసి, అభాండాలు మోపడం సరైన పద్ధతి కాదన్నారు. మా కాలువ శ్రీనివాసులపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించాడు. ఆయనను మాట్లాడే అర్హత నీకు లేదని పేర్కొన్నారు. మేము అలాంటివి చేసినట్లు నిరూపిస్తే మా ఆస్తిని దేవాలయా నికి రాసిచ్చేసి, శాశ్వతంగా ఊరు వదిలిపోతానని, హెచ్చరించారు. కార్యక్ర మంలో ఎస్కే మల్లికార్జున, నాగార్జున, కే.వెంకటేశులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు అంజి బాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఉరవకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నిక లలో ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు చేయకపోవడం నెలనెలా సక్రమంగా జీతాలు అందించకపోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నం చేసుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లేష్ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సోమవారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఉపాధ్యాయుడిని పరామర్శించారు. ఉపాధ్యాయునికి మెరు గైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆయన సూచించారు. ఇంకా ఉపాధ్యా యుని పరామర్శించిన వారిలో ఉరవకొండ వైసీపీ మండల కన్వీనర్ సుం కన్న, విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామ సర్పంచ్ బూల్యరాణి, సామా జిక సేవా కార్యకర్త ఆనందరాజు, దళిత హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు మినుగా గోపాల్ ఉన్నారు.

టీడీపీ యువనేత కు సంఘీభావం

విశాలాంధ్ర-ఆత్మకూరు: టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర 3000 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా ఆత్మకూరు తెలుగు యువత మండల అధ్యక్షుడు అంకె ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరు టీడీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి సంఘీభావం తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, హనుమప్ప చౌదరి, బొమ్మయ్య, కందుల ఓబులపతి, రాజా రమేష్, అంకె ఆనంద్, లక్ష్మిదేవమ్మ, గోపి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఇంట్లో అయ్యప్ప పూజ

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఇంటి ఆవరణంలో అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యక్రమం నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు సర్పంచ్ జగదాంబ కిష్టప్ప, మాజీ సర్పంచ్ సుశీలమ్మ, యువరాజ్, గుడ్డదహళ్ళి నాగరాజు, తిమ్మప్ప, డాక్టర్ లోకేష్, స్వాములు డాక్టర్ రాజు, మంజునాథ్, తదితర అయ్యప్ప భక్తమండలి స్వాములు పాల్గొన్నారు.

మతసామరస్యంపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పెనుకొండ : పట్టణం హజ్రత్ బాబా ఫక్రోద్దిన్ శ్రీ బాబయ్య స్వామి 751వ ఉరుసును పురస్కరించుకుని సోమవారం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మనమంతా ఒక్కటే మతసామరస్యం పై వ్యాస రచన పోటీలు దర్గా పీఠాధిపతి తాజ్ బాబా స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ2 సుధాకర్, షా హ్యూమెన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు షమీవుల్లాఅధ్యక్షత న విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు ఈ.పోటీలు స్థానిక దర్గాపేటలోని పెద్ద పీర్ల చావిడి ,బాబా ఫక్రోద్దిన్ పాఠశాల లో నిర్వహిం చారు. స్కూల్ లెవల్స్ / జూనియర్ లెవల్స్ /డిగ్రీ లెవల్స్‌లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో జరిగాయి. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - ముదిగుబ్బ : మండలంలోని మంగళమడక పంచాయతీ మంగళ మడక గ్రామంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిం చారు. మండల సీనియర్ నాయ కులు ఇందుకూరు నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సివి నారాయ ణరెడ్డి లు, మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్న ఘనత ముఖ్యమంత్రిజగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. చంద్రబాబు గతంలో ఉన్న 1059 ఆరోగ్య సేవలను జగనన్న 3250లకు పెంచి, ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక మౌలిక సదుపాయాలతొ పాటు, ఆరోగ్య ఆసరా, ఫ్యామిలీ డాక్టర్, వైఎస్ఆర్ క్లినిక్‌లతో పేదవాడి ఆరోగ్యానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రక్షణ కల్పించిందన్నారు. సామాజిక న్యాయం కేవలం నినాదం కాదని, అది అమలు చేయాల్సిన విధానమని, 99% వాగ్దానాలన్నీ అమలు చేశామన్నారు. అందుకే మళ్ళీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనే కావాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, సచివాలయం కన్వీనర్ సానే రంజిత్ రెడ్డి, మంగళమడక కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రాయుడు, వైసీపీ నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఘనంగా గిరిజా కళ్యాణం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని చంద్రగిరి గ్రామం నందు కార్తీక సోమవారం అయినందున శ్రీ గిరి శక్తిపీఠం నందు శివపార్వతులకు వేద పండితుల ఆధ్వర్యంలో పీఠాధిపతి దేవేంద్ర స్వామి అధ్యక్షతన గిరిజా కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. అందరికీ కల్యాణ అనంతరం భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు గీత రామ్మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శివశంకరప్ప, నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

అయ్యప్ప స్వామి ఇరుముడిలో మాజీ శాసనసభ్యులు

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని దొక్కలపల్లి గ్రామంలో సోమవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇనగలూరు పంచాయితీ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, చిదానందప్ప ఆహ్వానం మేరకు మడకశిర మాజీ శాసనసభ్యులు ఈరన్న, రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు పాండురంగప్ప ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు పూలమాలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు, అయ్యప్ప స్వాములు శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకుని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. వీరితోపాటు మండల నాయకులు అలీఖాన్, నాగరాజు, క్యాతప్ప, నటరాజు,నందకుమార్, రాజన్న, జగదీష్, బసవరాజు, ఉన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి జలది ఉత్సవాలు

విశాలాంధ్ర - అగళి : మండలంలోని హెచ్ డి హళ్లి గ్రామంలో సోమవారం ఏకు మందమ్మ అమ్మవారి జలది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. హుళ్లేకేరా దేవరాహళ్లి తాండ సమీపంలోని నీటికోలనులో అమ్మవారికి నీటితో శుభ్రపరిచి వివిధ పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగా పూజ కుంకుమార్చన అభిషేకం తదితర కార్యక్రమం నిర్వహించారు. కర్ణాటక ప్రాంతం శిరా తాలూకా గంగనహళ్ళి వారిచే మొక్కుబడులు తీర్చే క్రమంలో ఉల్లేకెర దేవరపల్లి గ్రామస్తుల సహకారంతో జలది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద్వినియోగం చేపట్టారు.

క్రీడాకారులు కిట్లని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: క్రీడాకారులు కిట్లను సద్వినియోగం చేసుకోవాలని మండల కన్వీనర్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, జెడ్పిటిసి గంగాదేవి తెలిపారు. మండలంలోని ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నందున అన్ని రకాల క్రీడా కిట్లను సచివాలయ కార్యదర్శులకు వీటిని పంపిణీ చేశారు. మండలంలోని 13 సచివాలయాలకు గాను 15 కిట్లని పంపిణీ చేయడం జరిగిందన్నారు. సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకున్న క్రీడాకారులకు పోటీలు నిర్వహిస్తున్నందున వీటిని వారు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బారన్ సాహెబ్ ,ఈవోఆర్డి సిద్ధారెడ్డి , మండల ఉపాధ్యక్షుడు గంగరాజు, ఎంపీటీసీ రఫీ, సచివాలయ కార్యదర్శులు నరేష్ అజయ్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని మైరాడ భవనం నందు వాసన్ సంస్థ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఉత్తప్ప, అకౌంటెంట్ నరేంద్ర మండలంలోని ప్రజా ప్రతినిధులు, మహిళా గ్రామ సంఘాల లీడర్లతో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అన్ని పంటల విత్తనాలు హైబ్రిడ్ గా మారిపోయాయని, నాటి విత్తనాలు కనుమరుగు అయ్యాయని, మండలంలో దేశీయ విత్తనాలను రైతుల వద్ద నుండి సేకరించి, విత్తనం వేసి ఎంత పంట పండిందని పరిశీలించాలని, నష్టపోయిన రైతులకు ఎలాంటి సహాయ సహకారాలు ఎలా అందించాలి, రైతులు ఏది అప్పుగా తీసుకుంటున్నారు అనే విషయాలను రైతులు తెలియజేయాలని, సేంద్రియ వ్యవసాయం చేసే రైతులు ముందుకు రావాలని, వారికి వ్యవసాయం పట్ల ట్రైనింగ్ ఇచ్చి అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని ఉద్దేహల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు దొడగట్ట సిద్ధమ్మ సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మున్నా, చాంద్ భాషాలు బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి మేమున్నామని రూ.2 వేలు ఆర్థికసాయం చేశారు. తెలుగుదేశం పార్టీ బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

పోతులూరి వీరబ్రహ్మేంద్రుడి దగ్గర అన్నదానం

విశాలాంధ్ర-పుట్లూరు: మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద తొమ్మిదో వారంగా ప్రతి సోమవారం దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం చేపట్ట డం జరుగుతున్నది. గుడిని అభివృద్ధి చేయడానికి, అన్న ప్రసాద కార్యక్రమం ప్రతి సోమవారం జరపాలని నిర్ణయించుకున్నామని భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తెలియజేశారు. అందులో భాగంగానే ఈ సోమవారం కూడా అన్నదాన కార్యక్రమం జరపడం జరిగినదని, వీటికి దాతలు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఎంవి. సుబ్బయ్య, రవి,రామచంద్ర రెడ్డి, అర్.ఓబులేసు, నాగమల్లారెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 128 పిటీషన్లు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి మరియు గ్రామ సచివాలయాల ద్వారా(జూమ్ ద్వారా) కలిపి మొత్తం 128 పిటీషన్లు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా పోలీసు స్పందన విభాగం 9392926803 కు తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సి.ఐ ఇందిర, దిశ సి.ఐ చిన్న గోవిందు, ఎస్సై కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీలో సతమతమవుతున్న డీలర్లు

విశాలాంధ్ర-గుడిబండ: ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఉచిత బియ్యం పంపిణీ వ్యవస్థలో డీలర్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. స్టాక్ పాయింట్ల నుండి డీలర్లకు అందుతున్న బియ్యం పాకెట్ల నుండి దాదాపు ఒక పాకెట్ కు 2నుండి 4 కేజీల వరకు తక్కువగా బియ్యం వస్తున్నాయని అందువల్ల నెలకు 6 నుండి 7 క్వింటాళ్ల వరకు బఫర్ వస్తోందని దీంతో బయటి మార్కెట్ లలో బియ్యం కొనుగోలు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని కావున సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకుని డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయం పై గుడిబండ మండల పరిధిలోని కెఎన్ పల్లి గ్రామంలోని డీలర్ కుమార్ మాట్లాడుతూ స్టాక్ పాయింట్ల నుండి డీలర్లకు అందుతున్న బియ్యం సరఫరాలో వ్యత్యాసం ఉందని ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశామని తెలిపారు.